నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



## పీర్జాదిగూడలో కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక : కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు




పీర్జాదిగూడ- ప్రభాత సూర్య : "ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదం"తో ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక 20వ రోజు విజయవంతంగా ముగిసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్విఎన్ త్రిల్లేశ్వర్రావు అన్నారు. శనివారం 19వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమములపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, కలసి యోగా చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించుటకు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం "యోగా" చక్కటి మార్గమని వ్యక్తం చేశారు.





అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి "రిధి డెంటర్ కేర్" వారి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం కోసం ప్రతి శుక్రవారం ఒక విభాగంతో క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 21):. యాచారం మండలంలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగ అనే పదం సంస్కృత మూలం అని, యూజ్ నుండి ఉద్భవించింది. దీని అర్థం చేరడం , కలిసి ఉండటం ఏకీభవించడం , యోగ వ్యాయమాలు శరీర మానసిక శ్రేయస్ కోసం పెంపొందించడానికి అత్యంత విశ్వసనీయ మార్గాలలో ఒకటి. అంతర్జాతీయ యోగ దినోత్సవం మానసిక ఆరోగ్యం అవగాహన, అంతర్గతంగా శాంతి ప్రపంచ నిదానంగా మారుతుంది. మనిషి యొక్క ఆరోగ్యం కోసం యోగ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. మండల పరిధిలో నందివనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు, పార్టీ కార్యకర్తలు యోగా దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. మనిషి యొక్క వ్యక్తిగత ధోరణకు మానసిక ప్రశాంతత కోసం యోగ వల్ల లాభం ఉంటుందని తెలియజేశారు. చింతపట్లలో కొండ మధుకర్ రెడ్డి, కాకులారం గణేష్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ప్రతి మనిషి వయస్సు, కుల మతం భేదం లేకుండా తమ ఆరోగ్యం కోసం యోగ అవసరమని అన్నారు. రోజువారీగా కార్యక్రమాల్లో మానసిక , ప్రశాంతత లభిస్తుంది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి

### ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి కోరిన కాంగ్రెస్ నాయకులు



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 21):. మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో సర్వేనెంబర్ 209,210 ల లో 2.24 గుంటల ప్రభుత్వ భూమి ఎస్సీ కాలనీ వాసుల కోసం కొనుగోలు చేసినట్టు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డికి కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ మాజి చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, కక్కునూరి అమృత సాగర్, కేసరి సాగర్, ఇటికాల లక్ష్మారెడ్డి, లిక్కి పాండురంగారెడ్డి వినతి పత్రం అందజేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి స్పందించారు. చింతపట్లలో ఎస్సీ కాలనీ వాసులకు ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి ఇప్పటివరకు పంచకపోవడం , ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వగానే వెంటనే ఆ భూమిని సర్వే చేయించి, లేఅవుట్ చేసిన తర్వాత అర్హులైన ఎస్సీ కుటుంబాలకు 60 గజాల చొప్పున పంపిణీ చేయడానికి అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులతో ఆర్డీవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిగిద్ద గ్రామంలో ఉత్సాహంగా ప్రపంచ యోగ దినోత్సవం





షాద్ నగర్ ప్రభాతసూర్య ప్రతినిధి (జూన్ 21): ఫరూక్ నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకుడు కక్కునూరు వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ప్రతి దినం యోగ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోవాలని మాట్లాడుతూ.. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనుమారి వెంకటయ్య, పోగుల నర్సింలు, మల్లెల ఆనంద్ , అంబటి శివకుమార్, సార అంజయ్య, మొగిలి నరసింహులు, పిల్లి సురేష్ బాబు, మైస సురేష్, గడ్డ శ్రావణ్, పంకు రవి, నవీన్ కుమార్ చారి, మాదగారి రాఘవేందర్, యం. రవి, కొమరబండ సత్తయ్య, ఏశమని అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్ అండ్ సేషన్స్ కోర్ట్ ఆవరణ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21):ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే ప్రశాంతంగా ఉంటారని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి గౌరవ ఎస్ స్వాతి రెడ్డి మేడం అన్నారు. షాద్ నగర్ డిస్టిక్ అండ్ సేషన్స్ కోర్ట్ ఆవరణ లో యోగ, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి గౌరవ ఎస్ స్వాతి రెడ్డి మేడం దంపతులు, మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గౌరవ శ్రీ కొత్త రవి సార్ గారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు,నర్సవేణుగోపాలరావు, జనరల్ సెక్రెటరీ గుండు బావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు చీపిరి చంద్రశేఖర్, యోగ శిక్షకులు రాధిక గారి సమక్షంలో చక్కటి యోగాసనాలు నేర్పించటం జరిగింది. సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు చెంది మహేందర్ రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, అల్లు శ్రీనివాస్ రెడ్డి, ఆర్ రామచంద్రయ్య, ఎం.శ్రీధర్, గంధం సురేందర్. ఎం. నరేంద్రనాథ్, నర్సింలు, ఎల్. లక్ష్మయ్య, అర్. విజయ్ కుమార్, రాజు, నరేష్ కోర్టు సిబ్బంది శ్రీశైలం, మాధవరెడ్డి , మరియు జంగయ్య , సూర్యప్రకాశ్ రెడ్డి, సత్యం, భరత్ కుమార్, భీముడు, విజయలక్ష్మి, స్వాతి, ప్రేమ్ కుమార్, శివ, యాదయ్య మరియు ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది. ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే ప్రశాంతంగా ఉంటారని గౌరవన్యాయమూర్తులు చెప్పారు.



## మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు

### ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు అనిల్ రెడ్డి

### ప్రతి సంవత్సరం జూన్ 21న మనం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.




(నందిగాం ప్రభాత సూర్య జూన్ 21): ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యలు యోగాను ఉద్దేశించి పలు విషయాలను వివరించారు.పాఠశాల పిటి సార్ గోపాల్ సింగ్ గారు పలు ఆసనాలు వేసి వేదిక పై ఉన్న విద్యార్థులకు,ముఖ్యాతిధులకు నేర్పించారు వారు వారి నిజజీవితం లో యోగ వలన కలిగిన లాభాలను తెలియజేశారు.తరువాత గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు అనిల్ రెడ్డి మరియు స్థానిక రామాలయం పూజారి ప్రభుత్వ పాఠశాల శ్రేయోభిలాషి కాంత్ అయ్యగారు జ్యోతిని వెలిగించి ప్రసంగించారు అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది,విద్యార్థులు,మామిడిపల్లి గ్రామ యువత కాంగ్రెస్ పార్టీ యువనాయకులు నవీన్ గౌడ్,ఆలూరి మహేందర్ రెడ్డి,ప్రేమ్ గౌడ్,రాకేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి, నివాళులు



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21): కేశంపేట మండల కేంద్రంలో బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్ కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, శివ, నాయకులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ల్యాండ్ సర్వేర్ ను నియమించండి..!



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21) : షాద్ నగర్ నియోజకవర్గం మరియు కేశంపేట మండలం లో ల్యాండ్ సర్వేర్ (భూమి కొలతల అధికారి) లేక ప్రజలకు రైతులకు ఇబ్బందులు కలుగుతున్నావని షాద్ నగర్ శ్రీ రాజస్వ మండల అధికారి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఆర్డిఓ) గారికి వినతి పత్రం ఇచ్చిన కేశపేట మండల బి ఆర్ ఎస్ యువ నాయకులు సాజిత్ , మరియు కృష్ణయ్య లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గం లో మరియు కేశంపేట మండలం లో ల్యాండ్ సర్వేర్ లేక సంతాపూర్ గ్రామానికి మరియు మండల పరిధిలోని గ్రామాలకు ల్యాండ్ సర్వేర్ లేక ఎన్నో ఇబ్బందులు కలుగుచున్నవి ల్యాండ్ సర్వేర్ ను తక్షణమే నియమించాలని ఆర్డీవోకు శనివారం వినతిపత్రం ఇచ్చామని ఓ ప్రకటనలో తెలిపారు .

## రంగారెడ్డి జిల్లా జనసమితి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పగడల రమణ

### కేశంపేట మండలం సుందరాపురం గ్రామానికి చెందిన పగడాలరమణ



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21): నాకు అప్పచెప్పిన భాద్యతలను సంపూర్ణంగా ముందుకు తీకెళ్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వైస్ ప్రెసిడెంట్ పగడల రమణ అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదికలో సుధీర్ఘ కాలం పనిచేసి న పగడల రమణ ను తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు ఎంఎల్సి ప్రొఫెసర్ కోదండరాం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశంపేట్ మండల పరిధిలోని సుందరాపురం గ్రామానికి చెందిన పగడాల రమణను రంగారెడ్డి జిల్లా జనసమితి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా నియమించారు . వారు మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా అధ్యక్షులకు కమిటి కి దాన్యవాదాలు తెలిపారు. నాకు అప్పచెప్పిన భాద్యతలను సంపూర్ణంగా ముందుకు తీకెళ్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈసందర్భంగా రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మ అర్జున్ రాష్ట్ర నాయకులు బేరి రమేష్ పల్లె వినయ్ కుమార్ కె.వి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసయ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తారసత్యం ప్రధాన కార్యదర్శి కొత్త రవితో పాటు నాయకులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామిఆలయప్రాంగణం లో అంతర్జాతీయ యోగ దినోత్సవం



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21): అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కేశంపేట్ మండలం పోమలపల్లి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షురాలు రోల్లు రాధిక మండల మాజీ అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కంచుకోట మహేష్, మండల యోగ కార్యక్రమ కన్వీనర్ పాలాది శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ, బాయిగడ్డ ఐలయ్య, బండ వెంకటేష్, కల్వకోల్ తిరుపతి, వెంకటేశ్వర్ జీ, మణికంఠ,జైపాల్ రెడ్డి, శానముని రాజు, సాటు శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఉన్నత పాఠశాల లో యోగా దినోత్సవం



షాద్నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 21 ): కేశంపేట మండల కేంద్రము లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విద్యావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ ప్రసాద్ నరేందర్ రెడ్డి గోవర్ధన చారి గోవర్ధన్ శంకర్ శ్రీదేవి శ్రీలత రాజేశ్వరి మోజెస్ మరియు సిఆర్పి రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులోనే మెరుగైన విద్య

### ప్రభుత్వ పాఠశాలకు 20వేల సొంత నిధులతో గ్రీన్ మ్యాట్ మరియు విద్యార్థులకు డైరీలు..

### ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటా..



( నందిగామ ప్రభాత సూర్య జూన్ 21) : మేకగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విగ్నేశ్వర్ రెడ్డి నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా తోడుంటానని 20వేల సొంత నిధులతో గ్రీన్ మ్యాట్ మరియు విద్యార్థులకు డైరీలు అందజేసిన మేకగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విగ్నేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు విద్య పై ఆధారపడి ఉంటుందని, విద్యకు ఆటంకం కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో చదువుకోవాలని ఆయన అన్నారు . ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. ముందు ముందు పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్, ఫుట్ బాల్, చెస్ బోర్డు, తదితర క్రీడా పరికరాలు అందించే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతి ఒక్కరూ మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి మరియు దృఢంగా తయారు కావాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సత్యనారాయణ రెడ్డి, గ్రామ సెక్రెటరీ హరిబాబు, కారోబార్ బాలెడ్డి, సత్తయ్య, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన వానరాసి నర్సింలు

### కులం పేరుతో దూషించిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు

### మోతుకుల గూడెం మాజీ సర్పంచ్ కుమారుడు వానరాశి నర్సింలు




(నందిగాం ప్రభాత సూర్య జూన్ 21): మోతుకుల గూడెం గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు వానరాశి నర్సింలు తనను గ్రామానికి చెందిన జెట్ట శంకరయ్య, అతని కుమారుడు జెట్ట రవి, అతని అన్న కుమారుడు జెట్ట హరీష్ లు కులం పేరుతో దూషించారని హైదరాబాద్ నగరంలోని ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ నెల 4న మోతుకుల గూడెం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, అధికారుల, ప్రజా ప్రతినిధుల, గ్రామస్తుల సమక్షంలో బహిరంగ గా కులం పేరుతో దూషించి అవమానపరిచి, బెదిరించిన సంఘటనను కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాడు. తనకు జరిగిన అన్యాయం, అవమానం పై స్థానిక నందిగామ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్థానిక పోలీసులు అతని పై అతని కుమారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలేదని కూడా కమిషన్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ ఎందుకు చేయలేదో అనే అంశం పై కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. తనకు సంబంధం లేని జెట్ట శంకరయ్య గత 20 రోజుల నుండి అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేస్తూ మళ్ళీ మళ్ళీ కులం పేరుతో అవమానిస్తూ వేదనకు గురిచేయడం అలాగే పోలీసులు కూడా చర్యలు తీసుకోకపోవడం పట్ల , కేసు నమోదు చేయకుండా న్యాయం చేయకుండా వేధిస్తున్న కారణంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించినట్లు బాధితుడు నర్సింలు వాపోతున్నాడు..

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు.



ఎల్బీనగర్- నేటి ప్రభాత సూర్య :ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగాఎల్బీనగర్ శ్రీకాంత్ చారి చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి ఆధ్వర్యంలోజయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొపెసర్ జయ శంకర్ తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ నినాదాన్ని వినిపించారన్నారు. 60 ఏండ్ల ఆకాంక్షకు ప్రతిరూపంగా అనుక్షణం తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, తెలంగాణ భావజాల వ్యాప్తిని నలుదిశలా వ్యాపింపజేసిన తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ అని కొనియాడారు.తెలంగాణ 'జాతిపిత'గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.జయశంకర్ జయంతి, వర్ధంతి ని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండి కట్ల వెంకటేశ్వర్లు,విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు రాళ్ల బండి విష్ణు చారి,అఖిలభారత విశ్వకర్మ సంఘం మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు భరత్ కుమార్,మీడియా ఇంచార్జ్ కుందనం రవికుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం, మనమయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

